ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం బుధవారం 08-5-2024 సంపుటి :1 సంచిక :250 పేజీలు : 4 వెల : 5-00

## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు




అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ

ఓటు మక్కు వినియోగించుకున్న అమిత్ షా

భార్యతో కలసి ఓటేసి గౌతమ్ ఆదానీ

కవిత, కేజ్రీవాల్‌లకు

## దక్కని ఊరట

- జ్యుడిషియల్ కస్టడీ పొడిగించిన కోర్టు
- కవితకు 14 వరకు..కేజ్రీవాల్‌కు 20 వరకు పొడిగింపు






## పథకాలు ఆపగలరు కానీ...
# మా విజయాన్ని ఆపలేరు

సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విస్తరన పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో కొత్తగా 4 మెడికల్ కాలేజీలు కడుతున్నామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో సెల్‌ఫోన్ కనెక్టవిటీ పెంచామని అన్నారు

వివరాలు 2లో

- ఢిల్లీ బాబులతో కలసి సంక్షేమ పథకాలకు మోకాలడ్డు 14 ఏళ్లో ఒక్క మంచి పని కూడా చేయని బాబు
- ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టి..పేదలకు అన్యాయం చేస్తున్న బాబు
- జూన్ 4న మళ్లీ మా బిడ్డ గెలుస్తాడు...
- విశాఖలోనే ప్రమాణం చేస్తాడు
- ఎన్నికల ప్రచరాంలో సిఎం జగన్ ఉద్ఘాటన

ప్రచారంలో

# అపశృతి

### చేయి కాల్చుకున్న బాబు



కర్నూలు,మే7ఆంధ్రప్రగతి : లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పాణ్యం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గౌరు చరితా రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌పై ఫైర్ అయ్యారు. వైఎస్ జగన్ ఐదేండ్ల పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలపునిచ్చారు. అనంతరం వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను చూపిస్తూ దానిని తగలబెట్టబోయి చేయి కాల్చుకున్నారు. వైసీపీ మేనిఫెస్టో అంటూ ఓ పేపర్‌ను చేతపట్టుకున్న చంద్రబాబు దానికి నిప్పు అంటించారు. కాల్చేస్తున్నా, కాల్చేశా.. చూశారా తమ్ముళ్లు అంటూ ప్రచారం రంథం ఇరువైపులా ఉన్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు చూపిస్తున్నారు. ఇంతలో మంట చంద్రబాబు చేతివేళ్ల వరకు వచ్చింది. ఆయ వేళ్లకు మంట సెగ తగలడంతో దానిని ప్రచార రథం కుడివైపునకు వదిలేదారు. అయితే దానిపక్కన ఎవరూ లేకపోవడంతో ఎవరికీ ఏం కాలేదు. అయితే ఈ ఘటన అక్కడ నవ్వులు పూయించింది. బాబు సహా ఆ ప్రచారం రథంపైన ఉన్నవారు కూడా నవ్వులు చిందించడ గమనార్హం.

# సీఎం రేవంత్‌కు షాక్..!

### రైతు భరోసా నిధుల విడుదలపై ఈసీ ఆంక్షలు..!

**హైదరాబాద్,** ఆంధ్రప్రగతి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు భరోసా నిధుల విడుదలపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది.లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని స్పష్టం చేసింది. రైతు భరోసా విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. రైతు భరోసా చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది




# వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు




- వడగళ్ల వర్షంతో చల్లబడ్డ ఏపి
- కోనసీమలో దెబ్బతిన్న అరటితోటలు
- పిడుగుపాటుకు ఏలూరు జిల్లాలో రైతు మృతి

# పథకాలు ఆపగలరు కానీ.. మా విజయాన్ని ఆపలేరు



శ్రీకాకుళం,మే7: . ఎన్నిక ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో సీఎం జగన్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..జూన్ 4న విశాఖ నుంచే ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పారు. మూడు జిల్లాలను ఆరు జిల్లాలను చేశామన్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చేస్తామని పేర్కొన్నారు. ఉద్దాన సమస్యను పరిష్కరించామని, కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాలు అందకుండా చంద్రబాబు కుట్రలు చేశాడని సీఎం జగన్ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు ఢిల్లీ వాళ్లతో కలిశాడని దుయ్యబట్టారు. బటన్లు నొక్కిన సొమ్ము పేదలకు అందకుండా కుట్రలు చేశాడని ధ్వజమెత్తారు. ఈ పథకాలకు బడ్జెట్‌లో ఆమోదం కూడా తెలిపామని తెలిపారు. పథకాలు ఆపగలరు కానీ.. మా విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. 14 ఏండ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ఏ పేదకైనా మంచి చేశారా? అని ఏపీ సీఎం జగన్ ప్రశ్నించారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన బాబు పేరు చెబితే ఒక్కటంటే ఒక్క స్కీమైనా గుర్తొస్తుందా అని అడిగారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుకొండలో నిర్వహించిన రోడ్ షోలో ఏపీ సీఎం జగన్.. టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు రకరకాల వాగ్దానాలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోవడంతో 2019లో రైతన్నలు, మహిళలు, నిరుద్యోగులు, సామాజిక వర్గాలు, పల్లె, పట్టణ ప్రజలు అంతా కలిసి సైకిల్‌ను ఏ ముక్కకు ఆ ముక్క విరిచి పక్కన పడేశారని విమర్శించారు. 2019 ఎన్నికల తర్వాత తుప్పుబట్టిన సైకిల్‌కు రిపేర్ చేయాలని చంద్రబాబు చాలా కష్టపడుతున్నారని జగన్ విమర్శించారు. ఆ రిపేర్ చేయించడంలో భాగంగా ముందుగా ఎర్ర చొక్కాల దగ్గరికి వెళ్లాడని తెలిపారు. ఎర్ర చొక్కాల దగ్గరికి వెళ్లినప్పుడు అక్కడ ఫలితం రాలేదని.. దీంతో దత్తపుత్రుడిని పిలుచుకున్నాడని అన్నారు. ఆ దత్తపుత్రుడేమో సైకిల్ మొత్తాన్ని చూసి.. నేను క్యారేజి మీద మాత్రమే ఎక్కుతాను.. టీ గ్లాస్ మాత్రమే పట్టుకుని తాగుతానని అన్నాడని విమర్శించారు. మిగతావి తన వల్ల కాదని దత్తపుత్రుడు చెప్పాడని అన్నారు. ఆ తర్వాత వదినమ్మను ఢిల్లీకి పంపించాడని.. అక్కడి మెకానిక్‌లను ఇక్కడికి దింపాడని అన్నారు. ' సైకిల్‌ను ఒక షేప్‌లోకి తీసుకురమ్మని ఆ మెకానిక్‌లను బాబు అడిగాడు. ఆ మెకానిక్‌లు వచ్చి తుప్పుబట్టిన సైకిల్‌ను చూశారు.. ఆ సైకిల్‌కు హ్యాండిల్ లేదు.. సీటు లేదు.. పెడల్స్ లేవు.. చక్రాలు లేవు.. ట్యూబ్‌లు లేవు.. మధ్యలో ఫ్రేమ్ కూడా లేవు.. ఇంత తుప్పుబట్టిన సైకిల్‌ను ఎలా బాగు చేస్తామని చంద్రబాబును అడిగారు. అప్పుడు పిచ్చి చూపులు చూసి.. ఇదొక్కటే మిగిలిందని బెల్‌ను చూపించి.. బెల్ కొట్టడం మొదలుపెట్టాడు.' అని విమర్శించారు. ఆ బెల్ పేరే.. అబద్దాల మేనిఫెస్టో అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చేదాకా అబద్ధాలు, మోసాలు చేస్తూనే ఉంటారని విమర్శించారు.అధికారం దక్కితే చంద్రబాబు చేసే మాయలు, మోసాలు ఎలా ఉంటాయో.. 2014 మేనిఫెస్టో చూస్తే తెలుస్తుందని జగన్ అన్నారు. ఇదే ముగ్గురితో అప్పుడు కూటమిగా ఏర్పడి.. ఒక మేనిఫెస్టోను ఇంటింటికీ పంపించాడని గుర్తు చేశారు. ఆ మేనిఫెస్టోతో గెలిచిన తర్వాత.. అందులో చెప్పిన ఒక్క దాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. తమ పాలనలో 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం.

అక్కచెల్లెమ్మలకు నేరుగా రూ. 2లక్షల 70 వేల కోట్లు అందించాం. 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించాం.మేనిఫెస్టోని 99 శాతం హామీలను నెరవేర్చాం. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం.ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, సబ్జెక్ట్ టీచర్లు .ప్రభుత్వ స్కూళ్లలో 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన. బడులు తెరిచే నాటికే విద్యాకానుక, గోరుముద్ద.అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మార్పులు. విద్యారంగంలో మేం చేసిన అభివృద్ధి బాబు హయాంలో జరిగిందా అని ప్రశ్నించారు. ఆసరా, సున్నావడ్డీ,చేయూత.కాపు నేస్తం, ఈబీసీ నేస్తం.అలాగే 31 లక్షల ఇళ్ల పట్టాలిచ్చాం. అందులో 22 లక్షల ఇళ్లు కడుతున్నాం. మూడు జిల్లాలను ఆరు జిల్లాలను చేశాం.ఎగ్జిక్యూటివ్‌క్యాపిటల్‌గా విశాఖనుఉద్దాన సమస్యను పరిష్కరించాం. కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం.జూన్ 4న మీ బిడ్డ అధికారంలోకి వస్తాడు. మీ బిడ్డ అధికారంలో వెంటనే మళ్లీ మొత్తం అందిస్తాం. చంద్రబాబు దగ్గర ప్రజల నుంచి దోచేసిన సొమ్ము చాలా ఉంది. దోచేసిన సొమ్ముతో చంద్రబాబు ఓటర్లను ప్రలోభ పెడతాడు బాబు డబ్బులిస్తే తీసుకోండి.. కానీ ఓటేసే ముందు ఆలోచించండి. ఎవరి వల్ల మీ కుటుంబానికి మంచి జరిగిందో ఆలోచించండి. మీరు వేసే ఓటుతో ఢిల్లీ పీఠం కదలాలి.ఓటు అనే అస్త్రంతో బాబుకు గట్టిగా బుద్ధి చెప్పాలని జగన్ పిలుపునిచ్చారు.

## వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు

విజయవాడ,మే7 వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. మబ్బులు కమ్ముకోవడంతో విజయవాడ నగరంలో మధ్యాహ్నం 3.30 గంటలకే చీకటి వాతావరణం నెలకొంది. ఉదయం భానుడు భగభగలు కురిపించగా.. మధ్యాహ్నం అయ్యే సరికి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశంలోని మేఘాలన్నీ పూర్తిగా నల్లగా మారిపోయాయి. వాతావరణం చల్లబడటంతో ప్రజలు సేద తీరారు. కాగా నందిగామ, కంచికచర్ల, ప్రాంతాల్లో వడగండ్లు పడ్డాయి. చల్లటి వాతావరణంలో నగరలో వేసవి తాపంతో అల్లాడిపోతున్న ప్రజలు కొంత ఉపశమనం పొందారు. రాష్ట్రంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కూరవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోని లంక గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మడికి, బడుగువానిలంక, చెముడులంక, చొప్పెల్ల మూలస్థానం, తదితర గ్రామాల పరిధిలోని ఉద్యానవన పంటలైన అరటి తోటలు, దొండ, కాకర, కీర, వంగ, మిరప, వంటి వివిధ రకాల కూరగాయల తోటలు మొత్తం నేలమట్టం అయ్యాయి. చేతికి వచ్చిన పంట నేలపాలవ్వడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.పిడుగుపడి పాడి రైతు మృతి చెందిన ఘటన ఏలూరు జిల్లాలోని లింగపాలెంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. లింగపాలెంలోని యడవల్లి గ్రామానికి చెందిన పరస.రామారావు (41) పశువులను మేపడం కోసం పొలంలో ఉండగా పిడుగు పడింది. దీంతో రామారావు అక్కడిక్కడే మృతి చెందారు. పశువులు సైతం చనిపోయాయి.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం

### - మెట్రో స్టేషన్లలో ఇదీ పరిస్థితి..!



హైదరాబాద్, మే 07: ఒకే ఒక వర్షం.. హైదరాబాద్‌ను అతలా కుతలం చేసింది. అసలే ఉద్యోగుల పని వేళలు ముగిసి ఇంటికి బయలుదేరే సమయం. ఈ సమయంలో భారీ వర్షం భాగ్యనగరాన్ని ముంచెత్తింది.రోడ్లపై చేరిన వర్షపు నీటితో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వర్షానికి తోడు.. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు నేలకొరిగాయి. హోర్డింగ్స్ కూలిపోయాయి. కొన్ని చోట్ల చెట్లు, హోర్డింగ్స్ కూలి వాహనాలపై పడ్డాయి. దీంతో నగరంలో అక్కడా ఇక్కడా అనే తేడాలేమీ లేకుండా అన్ని చోట్లా రెడ్ అలర్ట్ తలపించేలా పరిస్థితి నెలకొంది. ఇక ప్రజా రావాణా వ్యవస్థలో ప్రాయాణించే ప్రయాణికులు.. చాలా మంది మెట్రో ట్రైన్స్‌ను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో వెళ్లేందుకు ప్రయాణికులు భారీగా మెట్రో స్టేషన్లకు వెళ్తున్నారు. చాలా మెట్రో స్టేషన్లలో జనాలు పోటెత్తారు.

# సీఎం రేవంత్‌కు షాక్..!

(మొదటి పేజి (తరువాయి)

.రైతు భరోసా నిధుల విడుదలపై ఆంక్షలు విధించింది. ఇదిలా ఉండగా.. ఐదుఎకరాలు పైబడిన వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేస్తున్నట్లు పేర్కొంది. ఐదెకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే నిధులు విడుదలవగా.. తాజాగా ఐదెకరాలుపైబడిన వారికి చెల్లింపులు ప్రారంభించింది. ఇటీవల ఎన్నికల బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మే 9వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా నిధులు విడుదల చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

# హైకోర్టులో జగన్ ప్రభుత్వానికి దక్కని ఊరట



అమరావతి: ఎన్నికల కమిషన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధుల విడుదలను నిలిపివేసిందని హైకోర్టులో జగన్ ప్రభుత్వం లంచ్ మోషన్ వేసిన విషయం తెలిసిందే.అయితే ఏపీ హైకోర్టులో ఈ కేసులో జగన్ ప్రభుత్వానికి ఊరట దక్కలేదు. లంచ్ మోషన్ పిటీషన్‌పై మంగళవారం సాయంత్రం విచారణ జరిగింది. ప్రభుత్వ పథకాలు ఆన్ గోయింగ్ స్కీమ్స్ అని, వాటికి నిధులు నిలిపివేయడం సరి కాదని ఏపీ ప్రభుత్వ న్యాయవాది వాదించారు. నిధులు విడుదల నిలిపివేయడం వల్ల మే చివరికి ఆ నిధులు మురిగిపోతాయని న్యాయవాది చెప్పారు.

మే చివర అంటే చాలా రోజులు ఉంది కదా అని హైకోర్టు వ్యాఖ్యానిం చింది. తాము పథకాలకు నిధుల విడుదల నిలిపివేయమని చెప్పలేదని, ఎన్నికలు అయిపోయే వరకు వాయిదా వేయమన్నామని ఎన్నికల కమిషన్ న్యాయవాది తెలిపారు. పథకాల నిధులను అత్యవసరంగా విడుదల చేయాల్సిన అవసరం ఏముందని వివరణ అడిగామని ఎన్నికల సంఘం న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈసీ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చి, మరోసారి విజ్ఞప్తిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఎన్నికల కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో పరిశీలించి అప్పుడు వాదనలు వింటామని హైకోర్టు తెలిపింది. ఈకేసు విచారణను హైకోర్టు గురువారం ఉదయానికి వాయిదా వేసింది.

## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు




న్యూఢిల్లీ,మే7: సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదా బాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛెయిర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే ఆదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు.

## కవిత, కేజ్రీవాల్‌లకు దక్కని ఊరట



న్యూఢిల్లీ,మే7 ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత, అరవింద్ కేజ్రీవాల్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ కస్టడీ పొడగించింది. కవితకు ఈ నెల 14 వరకు, కేజ్రీవాల్‌కు 20 వరకు కస్టడీ పొడగించింది. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీపై మంగళవారం విచారణ జరిగింది. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టులో దర్యాప్తు సంస్థలు హాజరుపరిచాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగిసింది. కవితను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో కవితకు మే 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడగించింది. వారం రోజుల్లో కవితపై చార్జ్ షీట్‌ను దాఖలు చేస్తామని కోర్టుకు ఈడీ అధికారులు వెల్లడించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీ అంశంపై జడ్జి కావేరి బవేజా విచారణ జరుపుతున్నారు.ఈ కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోర్టుకు ఈడీ, సీబీఐ అధికారులు కోరారు. లిక్కర్ పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని సీబీఐ, ఈడీ అధికారులు కోరారు. జైలులో కవితకు 10 పుస్తకాలు అనుమతించాలని కోర్టును కవిత న్యాయవాది నితీష్ రానా కోరారు. కోర్టులో కవితను 15 నిముషాల పాటు కలిసిసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు.

## అధికారం కోసం మోదీ అండ్ కో ఎంతకైనా..



న్యూఢిల్లీ, మే 07: ఈ ఎన్నికల్లో ఎలాగైన అధికారం అందుకోవాలని ప్రధాని మోదీ, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికలు.. మూడో దశ పోలింగ్ జరుగుతున్న వేళ ప్రధాని మోదీతోపాటు ఆయన పార్టీపై సోనియాగాంధీ గాంధీ మండిపడ్డారు.మంగళవారం సోనియాగాంధీ మాట్లాడిన వీడియోను విడుదల చేశారు. దేశంలో ప్రతిచోట నిరుద్యోగం తాండవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నారని ఆందోళన చెందారు. దళితులు, తెగల వారు, వెనకబడిన వర్గాలు, మైనార్టీలు తీవ్రంగా అంతరాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ విధమైన వాతావరణం దేశంలో ఏర్పాడడానికి కారణం ప్రధాని మోదీతోపాటు అయన పార్టీ అని సోనియాగాంధీ ఈ సందర్భంగా అభివర్ణించారు. రాజకీయ లబ్ది కోసం వారు ద్వేషాన్ని పెంచి పోషిస్తున్నారని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతికి పాటు పడిందని గుర్తు చేశారు.అంతేకాదు.. దేశాన్ని ధృడపరచడమే కాకుండా.. అందరికీ న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుందని సోనియా గాంధీ వివరించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమి అంకితభావంతో పని చేస్తుందని స్పష్టం చేశారు.

# మహాకూటమిని గెలిపించండి.

## -9 వార్డు లో నిర్వహించిన ప్రజాగళం ప్రచార సభలో ఎన్ఎండి ఫరూక్



ఆంధ్ర ప్రగతి అవసరం నంద్యాల మే 07:
ఏపీ సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమం కోసం అందరూ ఓట్లు వేసి మహాకూటమిని గెలిపించాలని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా నంద్యాల టౌన్ 9వ వార్డు టిడిపి ఇంచార్జ్ చిన్నంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఎన్ఎండి ఖలీల్ (బబ్లు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం నేను ఎంతో కష్టపడ్డానని కోవిడ్ సమయంలో పేదలకు అండగా ఉన్నారన్నారు. ముఖ్యంగా గుడిపాటి గడ్డ ఏరియాలో ఎన్నో సమస్యలను పరిష్కరించామని నేను మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఏరియాలో మంచినీటి సౌకర్యం గాని రోడ్ల విస్తరణ గాని కాలువల విషయంలో గాని ఎన్నో పనులు చేశామన్నారు . ప్రజలు వీటన్నిటిని గమనించాలన్నారు అలాగే మహాకూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 నుంచి 50 ఏళ్ళ లోపు వారికి నెలకు రూ.1500లు, 50 ఏళ్ళు దాటిన వారికి నెలకు పింఛన్ రూ.4 వేలు, అవ్వతాతలకు రూ.4 వేల పింఛన్, దివ్యంగులకు రూ.6వేల పింఛన్, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి ఇస్తారని అన్నారు. ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , డాక్టర్ రవికిష్ణ , బోయ రామకృష్ణ , కామిని మల్లికార్జున, గుడిపాటి రవి, పత్తి వెంకటసుబ్బయ్య , సింహాద్రి సురేషు , పెద్ది మురళి, పెద్ది సునీల్, అబ్దుల్ కలాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో వైసీపీకి ఇక తిరుగేలేదు.



నాగిని రవి సింగారెడ్డి, ధరణి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:
నంద్యాల లో ఇక వైసీపీకి తిరుగేలదని, భారీ మెజారిటీ తథ్యం అని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నంద్యాల పట్టణం 40వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆద్వర్యంలో నాగిని రవి సింగారెడ్డి, ధరణి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో అడుగడుగునా వైఎస్సార్సీపీపై అభిమానాన్ని వ్యక్తం చేస్తూ పూల జల్లులు, గజమాలతో, హారతులతో, పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను ప్రజలకు అందజేసి ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ...నంద్యాలలో వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న కాలంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే గత 25 సంవత్సరాలుగా నిరంతరాయంగా నంద్యాలలో పేద మద్యతరగతి ప్రజలకు శిల్పా సేవాసమితి ద్వారా పలు సేవాకార్యక్రమాలను చేపట్టడం, ప్రజల్లో ఎల్లప్పుడూ ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజల అభిమానాన్ని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి చూరగొన్నారని తెలిపారు. మరోసారి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ,సరస్వతి, లక్ష్మీదేవి మాజీ కౌన్సిలర్, పతంగి హరి,గోవిందరావు, నాగరాజు,చాంద్ బై, పతంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో ప్రజల ఆస్తులకు రక్షణ కరువు

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ - 2022 ను వెంటనే రద్దు చేయాలి. -నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:
ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ -2022 (ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం )తో ప్రజల ఆస్తులకు జగన్ ప్రభుత్వంలో రక్షణ కరువైందని, ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నంద్యాల టీడీపీ లోక్ సభ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి డిమాండ్ చేశారు.
మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ -2022 ను రద్దు చేయాలని కోరుతూ నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ.. ఈ చట్టం వల్ల అతి సులువుగా ప్రజల ఆస్తులను అన్యాక్రాంతం కావచ్చన్న భయం నెలకొందన్నారు.టైట్లింగ్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ ఆఫీలేట్ ఆథారాటి నియామాక సూత్రాలు, వివాదాల రిజిస్ట్రేషన్ నిర్వాహణ, యాజమాన్య హక్కుల వివాధాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పాత్ర పూర్తిగా తొలగించడం, రిజిస్ట్రేషన్ కు సంబందించిన ఒరిజినల్ పత్రాలను అందించక పోవడం, హైకోర్టులోనే అంతిమ పరిష్కారం చూపిన మార్గం రాష్ట్రంలోని సామాన్య రైతుకి ఈ చట్టం వల్ల న్యాయం దూరంకానుందని బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆస్తులు అన్యాక్రాంతమైనప్పుడు నేరుగా న్యాయస్థానంకు బాధితుడు వెళ్ళడానికి అవకాశం ఈ చట్టంలో లేదని, బాధితులు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని ఈ చట్టం చెబుతోందని ఆమె వివరించారు.ఇలాంటి నల్ల చట్టం తెచ్చిన జగన్ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేయాలా అని ఆమె ప్రశ్నించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఈ నల్ల చట్టం రద్దు చేస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారన్నారు.

# పాఠశాల వాచ్మేన్ పై అల్లరి మూకల దాడి.




ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల మే 07:శిరివెళ్ల (వీరారెడ్డి పల్లె) మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల యొక్క వాచ్మేన్ పై అల్లరి మూకలు దాడి చేసినట్లు బాధిత వాచ్మేన్ పేర్కొన్నారు. పాంశాల పరిసరాలను అపరిశుభ్రం చేస్తూ అల్లరి చేస్తూ ఉంటే అడ్డుకోబోయిన వాచ్మేన్ రామాంజనేయులు పై కే శ్రీనాథ్, గుర్రం బాలు టి పవన్ కుమార్,ఇతర అల్లరి మూకలు కలిసి దాడికి దిగినట్టు పాఠశాల పరిసరాలను కాపాడాల్సిన వారు పాఠశాల గదుల యొక్క కిటికీలను ఫర్నిచర్ ను ప్లంబింగ్ టాప్ కనెక్షన్లను ధ్వంసం చేస్తూ అల్లరికి పాల్పడ్డ వారిని నివారించేందుకు ప్రయత్నించడమే దాడికి కారణమని బాదిత వాచ్మేన్ రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు స్పందించి అల్లరి మూకల ఆగడాలను అరికట్టి పాఠశాల యొక్క పరిసరాలను ఫర్నిచర్ ధ్వంసం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వాచ్మేన్ రామాంజనేయులు కోరారు.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను శిధిల విగ్రహాలుగ దిగజార్జిన పాలకులు

## -సాగునీటి ప్రాజెక్టులపై క్షేత్రస్థాయి నివేదికను విడుదల చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:
రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు, అలక్ష్యానికి రాయలసీమ ప్రాజెక్టులు వాస్తవ పరిస్థితులు దర్పణం పడుతున్నాయనీ, రాయలసీమ లోని సాగునీటి ప్రాజెక్టులు కేవలం శిధిల విగ్రహాలుగా దర్శనమిస్తున్నాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ...
రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితిని సమాజం ముందుంచడానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి మరియు రాయలసీమ ప్రజాసంఘాల ఆద్వర్యంలో అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాలలో నాలుగు రోజులపాటు 46 సెంటిగ్రడ్ డిగ్రీల వేడిలో ప్రాజెక్టుల సందర్శన చేపట్టడం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్టుల సందర్శనలో అత్యంత పురాతనమైన కె సి కెనాల్, తుంగభద్ర ఎగువ మరియు దిగువ ప్రాజెక్టులు, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు కీలకమైన పోతిరెడ్డిపాడు హెడ్రెగ్యులేటర్, బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్, నలబై సంవత్సరాల క్రితం ప్రారంబించిన తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, పది సంవత్సరాల క్రితం ప్రకటించిన గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, ఆర్ డి ఎస్ కుడి కాలువ, రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని నిలువ జేసే రిజర్వాయర్లు అలగనూరు, గోరుకల్లు తదితర నిర్మాణాలు అన్ని ఉత్సవ విగ్రహాలుగా దర్శనమిచ్చాయి. త్రాగు, సాగు నీటిని వినియోగించుకునేలాగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, నిర్వహణలు చేపట్టినట్లు మభ్యపరిచే కార్యక్రమాలను మాత్రమే పాలకులు చేసిన విషయం ఈ సందర్శన స్పష్టపరిచింది.
ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయంగా, సాంఘికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందిన కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు కృష్ణా జలాలను దోచిపెట్టడానికి వీలున్న చోటల్లా రాయలసీమ ప్రాజెక్టులు నీరు వినియోగించుకోకుండా వ్యవస్థలను నాశనం చేసారు. ఇక నంద్యాల అభివృద్ధికి కీలకమొన నంద్యాల పరిశోధన స్థానం భూములను 50 ఎకరాల వైద్యశాల ఏర్పాటుకు కేటాయించి సుదీర్ఘకాల శ్రమతో వ్యవసాయ పరిశోధనలకు అనుగుణంగా మార్చుకున్న భూమిని అత్యంత కీలకమైన సాంకేతిక సమాచారం గలిగిన భూమిని వ్యవసాయ పరిశోధన మౌళిక వసతులను ధ్వంసం చేసారు.ఈ భూములకు బదులుగా తంగడెంచలో కేటాయించిన భూముల్లో పరిశోధన స్థానం ఏర్పాటు దిశగా తొలి అడుగుగా కనీసం గడ్డిపరకలను తొలగించే కార్యక్రమాన్ని కూడా పాలకులు చేపట్టలేదు.

# నంద్యాల జిల్లా చేనేత కులస్తుల ఆత్మీయ సమ్మేళనం.

## -నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:
నంద్యాల పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హాల్ నందు నంద్యాల జిల్లా చేనేత కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యలు ఏవైనా ఉన్నా వాటిని పరిష్కరిస్తామని . పద్మశాలి, తొొగటశాలియ , కుర్నిశాలియా, దేవాంగుల శాలియ కులస్తులు ఏర్పాటుచేసిన సమావేశంలో వారికి కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిస్తామని ఫరూక్ తెలియజేయడం జరిగింది . ఈ ఐదు సంవత్సరాల లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధి చెందడానికి ఎటువంటి పనులు చేయకుండా సబ్సిడీలు ఇవ్వకుండా చేతులెత్తేసింది అన్నారు కాబట్టి ప్రజలందరూ గమనించి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మీరు నిర్వహించే వృత్తులకు కచ్చితంగా తెలుగుదేశం పార్టీ తన సహాయ సహకారాలు అందిస్తుందని కావున మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి ని భారీ మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు.

# నంద్యాలలో టిడిపి విజయం తథ్యం.

## -10 వార్డు లో నిర్వహించిన ప్రజాగళం ప్రచార సభలో ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:
నంద్యాల టౌన్ 10 వ వార్డు టిడిపి నాయకులు అన్వర్ , మోయిన్ సాహెబ్ , ఆమెన్ , ఆసిఫ్ భాయో , ఖాదర్ , ఖలీల్ , గొల్ల హారుణ్ , మా భాష , ఫారూఖ్ , అక్తార్ , అయూబ్ , చింతల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఎన్ఎండి ఖలీల్ (బబ్లు) , డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాల లో ఉన్న ప్రతి వార్డును అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం తెలుగుదేశం పార్టీ లక్షణం అన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు మహాకూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 నుంచి 50 ఏళ్ళ లోపు వారికి నెలకు రూ.1500లు, 50 ఏళ్ళు దాటిన వారికి నెలకు పింఛన్ రూ.4 వేలు, అవ్వతాతలకు రూ.4 వేల పింఛన్, దివ్యంగులకు రూ.6వేల పింఛన్, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి ఇస్తారని అన్నారు.
ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుప రిచారన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి మాటతప్పడం, మడమతిప్పడం మీద పేటెంట్ పొందారు.

-ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి వైసీపీ మేనిఫెస్టోలో ఎందుకు పొందుపరచలేదు?

-ప్రజలకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉరితాడే.

-పాండురంగాపురం , బాపూజీ నగర్ , సుబ్బారెడ్డి పాలెం , రైతు నగరం లలో ఎన్నికల ప్రచారం.

-ప్రజాగళం సభలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 07: ‒ాష్ట్రంలో ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ అని ఏది వదలకుండా ప్రకృతి వనరులను దోచుకున్న జగన్ రెడ్డి ప్రజల ఆస్తులను కొట్టేసేందుకు కన్నేశాడని.. అందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకు వచ్చారని. అది ప్రజలకు ఉరితాడుగా మురుతుందని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ విమర్శించారు. నంద్యాల మండలం పాండురంగాపురం టిడిపి నాయకులు ఆదిరెడ్డి , సతీష్ రెడ్డి , బలనం సుబ్బారెడ్డి , ఆళ్ల సామిరెడ్డి , గుది బండి శశి రెడ్డి , గుదిబండి నాగిరెడ్డి బాపూజీ నగర్ పెరుమల రాముడు , ఒంకిరి రామచంద్రుడు , రామసుబ్బా , నారి బోడన్న , నారాయణ సుబ్బారెడ్డి పాలెం గంగా శంకర్ రెడ్డి , శివనాగిరెడ్డి , సుధాకర్ రెడ్డి , గోపాల్ రెడ్డి రైతునగరం టిడిపి నాయకులు తెలుగు రైతు సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిబాబు , మధుమోహన్ రెడ్డి , భూమా ప్రభాకర్ రెడ్డి , కోమల మధుమోహన్ రెడ్డి , ఇమానేని గోపాలరావు (గోపి) శంకర్రావు , అనంతరెడ్డి , ఆంజనేయులు , బీ శ్రీను , చందు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. సర్వాధికారాలు టీఆర్వోలకే ఎందుకు కల్పించారు.? భూములు వివిదాస్పద రిజిస్టర్ లోకి ఎక్కితే పేదలకు న్యాయం జరుగుతుందా? ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ఒర్జినల్ డాక్యుమెంట్ లు మీదగ్గర ఉంటే వాటిని తాకట్టుపెడితే ప్రజల పరిస్థితి ఏంటి.? 2023 అక్టోబరు 31 నుంచే చట్టం అమల్లోకి వచ్చినట్లు జీవో జారీ చేశారు. ముదు దఫాలు మార్పులు చేశారు. ప్రజలకు ప్రతిపక్షాలకు చూపించిన ముసాయిద వేరు. పొందుపరిచింది అంశాలు వేరు. దీన్ని ప్రతి ఒక్కరు గుర్తించారు. బొత్స, ధర్మాన, సజ్జల, అజయ్ కల్లంలు పొంతన లేకుండా ఒకరికి ఒకరు సంబందంలేని అంశాలను చెబుతూ కన్ఫూజ్ చేస్తున్నారు. ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఈచట్టం చాలా గొప్పదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ అంశం ఇంకా చట్ట రూపం దాల్చలేదని చెబుతున్నారు. ఏపీ హైకోర్టులో ఈచట్టాన్ని అమలు చేయలేదని అఫిడవిట్ దాఖలు చేశారు. ఇలా రకరకాలు అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డి మాటతప్పడం మడమతిప్పడం మీద పేటెంట్ పొందారు. జగన్ రెడ్డి మాటలు చేస్తున్న పనులకు సంబంధం లేకుండా ఉంది. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా ప్రజలు ఉరితాడే అన్న భావనలోకి వచ్చారు జనం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి వైసీపీ మేనిఫెస్టోలో ఎందుకు పొందుపరచలేదు. నిజంగా ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలు మేలు చేసే అంశమే అయితే దాన్ని ఎందుకు దాచడానికి ప్రయత్నిస్తున్నారు. ఎందుకు సీఐడీ ఎంక్వైరీ వేయించారు. ఆ చట్టంలో గొప్పతనం ఏంటో నువ్వే చెప్పోచ్చుగా జగన్ రెడ్డి? ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం అమల్లోకి వస్తే ప్రజల ఆస్తులకు రక్షణలేదు. సొంత ఆస్తులు కలిగిన వ్యక్తులు పై ఈ చట్టాన్ని ఉపయోగించేందు తెచ్చారు. అసలు ఈ టైటిల్ రిజిస్ట్రేషన్ అదికారి ఎవరు? ఈ అధికారిని ఎవరు నియమిస్తారు. ఏ స్థాయి అధికారిని ఈపదవిలో నియమిస్తారు. ఈ టీఆర్వోకు ఏ అధికారాలు ఉంటాయి? అనేది స్పష్టం చేయడంలేదు. మూడు రకాల రిజిస్టర్లలో ఆస్తుల వివరాలునమోదుచేస్తారు. పాత వివాదాలు ఒక రిజిస్టర్, కొత్త వివాదాలకు ఒక రిజిస్టర్ లో నమోదు చేస్తారంట. ఈ రిజిస్టర్లలో నమోదు అయితే ఇక భూ యజమాని కోర్టుకు వెళ్లేపరిస్థితి



లేదు. వైసీపీనాయకులు నియమించుకున్న టీఆర్వోల వద్దకే తిరగాలి. ఇలా అయితే పేదలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది. ప్రకృతి వనరులు దోచుకున్న జగన్ రెడ్డి ప్రైవేట్ ఆస్తులను దోచుకోవడానికి ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. ఒక స్థలం వివిదాస్పద రిజిస్టర్లోకి ఎక్కితే అమ్ముకోవడానికి కాని దానం చేయడానికి కాని వీలు లేదు. జగన్ రెడ్డి నియమించిన ఆఫీసర్ దగ్గరకు వెళ్లి పరిష్కారం చేసుకోవాలి. అక్కడ కాకుంటే హైకోర్టులో రివిజన్ పిటీషన్ వేసుకోవాలి అప్పీల్ కు కూడా అవకాశం లేదు. ఇది చాలా దుర్మార్గం. ఆస్తులు అమ్ముకోవాలన్నా టీఆర్వోల వద్దకు వెళ్లి అనుమతి పొందాలి.

## ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07: సార్వత్రిక పోలింగ్ సమయం సమీపిస్తున్న తరణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. నంద్యాల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తూ వోటర్లను ఆకట్టుకుంటున్నారు.మంగళవారం పుల్లిమద్ది, మునగాల ,రాయమల్పురం గ్రామాల్లో, నంద్యాల పట్టణంలోని 42 వార్డు బయటిపేటలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి వార్డులో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.గతం నుంచి స్థానికేతరులను ఎన్నుకున్న ప్రజలు ఈ సారి తనకు అవకాశం ఇవ్వలని కోరారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, చేపట్టేస్ అభివృద్ధి, సంక్షేమాన్ని గోకుల్ కృష్ణ రెడ్డి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.

## చివరి రోజు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకోండి.

-రెండో రోజు 6,958 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు.

-కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 07:జిల్లాలో రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లాలోని 6 నియోజకవర్గాల్లో మంగళవారం రాత్రి 7 గంటల వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ లో అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు 6,958 మంది వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. సోమ, మంగళవారాల్లో 12,694 (76.4 శాతం) మంది అత్యవసర సర్వీసులు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 1818 మంది ఓటర్లు, శ్రీశైలంలో 1491, నందికొట్కూరులో 2056, డోన్ లో 2209, నంద్యాలలో 3068, బనగానపల్లెలో 2052 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్ట్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల సౌలభ్యం కోసం ఎక్కడైతే శిక్షణ ఇచ్చామో ఆయా ప్రాంతంలోనే ఓటు హక్కు వేసుకునే అవకాశం కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే మన జిల్లాలో ఉన్నవాళ్లు ఏ నియోజకవర్గంలో ఓటు ఉంటే ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్నవాళ్లు మన జిల్లాలో ఎక్కడైతే పనిచేస్తూ ఫార్మ్‌- 12%ఌ% ఇచ్చిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

## శ్రీ పద్మశాలీయ, తొగట శాలీయా, కుర్ని శాలీయా, దేవాంగుల శాలీయ, చేనేతల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:
అవ్వారు గౌరీనాథ్ ఆధ్వర్యంలో చేనేత ఆత్మీయ సమ్మేళనం రాజారెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ అభ్యర్థి ఎన్.ఎం.డి ఫరూక్, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాస్ ప్రతాపరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతి రెడ్డి తులసిరెడ్డి, డాక్టర్ జి రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతల సుబ్బరాయుడు,తొగట శాలీల అధ్యక్షుడు పర్ల ప్రసాదు, కుర్ని శాలియా అధ్యక్షుడు రామ్ గోవిందు, దేవాంగుల శాలి అధ్యక్షుడు కుర్ని శాలి యా గౌరవాధ్యక్షులు సిరివెల్లి మల్లయ్య, సేపూరి ప్రసాదు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యాయవాది మద్దిలేటి సభా కార్యక్రమాలను నిర్వహిస్తూ నాయకులను వేదికపైకి ఆహ్వానించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చేనేత కుల బంధువులు అందరు కలిసి అత్యధిక మెజార్టీతో నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్. ఎం.డి ఫరూక్ ని, ఎం.పీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పద్మశాలీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల ముస్లిం మైనార్టీ అభ్యర్థి ఫరూక్ ని గెలిపించుకోలేకపోతే నంద్యాల ముస్లిం మైనారిటీలకు చాలా ద్రోహం జరుగు తుంది. అదేవిధంగా రాబోయే ఎన్నికలలో ముస్లిం అభ్యర్థి ఏ ఒక్కరు కూడా ప్రత్యక్ష రాజకీయాలలో పోటీ చేయలేని పరిస్థితి దాపురిస్తుంది. కాబట్టి ఎన్.ఎం.డి ఫరూక్ ను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి వేయించి గెలిపించుకుంటేనే అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి శరవేగంగా ముందుకు వెళుతుంది లేనిపక్షంలో ముస్లిం మైనార్టీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది.










కాబట్టి రాజకీయ అజాతశత్రువు ఎన్ ఎండి ఫరూక్ ని ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని పద్మశాలీలు పిలుపునిచ్చారు.

# సొంత నియోజకవర్గాలలో ఓటు వేసుకునే అవకాశం కల్పించాలి.

## -డిఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 07:శిక్షణ కేంద్రాలలో ఓటు వేయడానికి అవకాశం లేని ఉపాధ్యాయ ఉద్యోగస్తులకు వారి యొక్క సొంత నియోజకవర్గాలలో ఓటు హక్కు వినియోగిదంచుకునే అవకాశాన్ని కల్పించాలని నంద్యాల జిల్లా డిఆర్ఓ పద్మజ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు డిఆర్ఓ పద్మజతో ఫ్యాప్టో జిల్లా సెక్రెటరీ జనరల్ సుబ్బన్న, యుటిఎఫ్ నాయకులు, వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శిశివయ్య, ఏపీటీఎఫ్ (1938)రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులుశ్రీనివాసులు ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ఎస్. టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, ఎస్టియు రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ లు మాట్లాడుతూ 6 ,7 తారీకులలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల విధులలో పాల్గొనే ఉపాధ్యాయ ఉద్యోగులకు ఓటు వేసుకునే అవకాశం కల్పించడము హర్షించదగ్గ విషయం. అయితే కొంతమంది ఉద్యోగ,ఉపాధ్యాయుల ఓట్లు ఆయా శిక్షణ కేంద్రాలకు రాకపోవడంతో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందనీ తెలిపారు. కావున ఓట్లు మిస్ అయినవారికి 10 వ తారీకు వరకు ఓటు



వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఆంగ వైకల్యం కలిగిన వారికి విధులనుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని విన్నవించారు.

# వైసిపి మాజీ ఎంపీపీ టిడిపిలో చేరిక

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07: వైఎస్ఆర్సిపి మాజీ ఎంపీపీ బారెడ్డి వెంకట భూపాల్ రెడ్డి , బిల్లాలాపురం దేవాంతకుడు మరియు వారి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

